# హిందూ స్మశాన వాటిక కొత్త హంగులతో పునః ప్రారంభం



టీ నర్సాపురం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : హిందూ స్మశాన వాటిక ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఆర్చ్, శివ విగ్రహాన్ని, హరిచంద్ర విగ్రహాన్ని, మోటారు,వాటర్ ట్యాంకు,బీడు పొయ్యి,షెడ్డును గురువారం గ్రామ పెద్దలు రిబ్బన్ కట్ జేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పునఃనిర్మాణానికి పునాదివేసిన కటకంకొండకు, ఆర్చి ప్రహరీ గోడ నిర్మించిన కమ్మిలరమేష్ రాజు,సురేష్ రాజులకు స్థానిక సర్పంచ్ సునంద,దేవరపల్లి ముత్తయ్య, జోను పోయిన సోంబాబు ,పాలేటి సత్యనారాయణ మరియు గ్రామస్తులు కలిసి దుశ్శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా హిందూ స్మశాన వాటిక అభివృద్ధి కమిటీ సభ్యుడు మరీదుశ్రీ మాట్లాడుతూ... హిందూ స్మశానాన్ని దాదాపు 20 లక్షల రూపాయల దాతలుసహకారంతో అభివృద్ధిపరిచిన కటకంవెంకటేశ్వరావు (కొండ)కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఒకప్పుడుస్మశానవాటిక వద్దకువెళ్ళడానికి భయపడేవారు ఇప్పుడు ఒక పార్కు లాగా ఉండటంతో అందులోకి వెళ్లిభయంలేకుండా కూర్చుంటున్నారన్నారుస్మశాన వాటికలో ట్యాంకు మోటారు నిర్మాణానికి సహకరించిన మరీదు రామకృష్ణకు, బీడు పొయ్యికి సహకరించిన చింతన వంశీకి షెడ్డు నిర్మాణానికి సహకరించిన మండం సత్యనారాయణమూర్తి మరియుఆర్యవైశ్య సంఘం సభ్యులకు, స్మశాన వాటిక అభివృద్ధికి ఆర్థికంగా సహకరించినప్రతిఒక్కదాతకుకృతజ్ఞతలుతెలియజేశారు. ఈ కార్యక్రమంలో,పసుమర్తిరాము,మండం సత్యనారాయణమూర్తి, పర్వతనేని మురళి, కటకం మల్లయ్య,అనుమోలు వెంకట శ్రీనివాస్, అద్దంకి జగ్గారావు పబ్బు జయరాజు, కన్నం శ్రీనివాసరావు, చింతన వంశీ, చేబోలుశ్రీనివాసరావు ,శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమలలో ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి



ద్వారకాతిరుమల, ఫిబ్రవరి 19 (ప్రభాతవార్త): హిందూత్వ వీరుడు, స్వరాజ్య స్థాపకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ద్వారకాతిరుమల మండలంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు చిలక వీరస్వామి ఆధ్వర్యంలో, ఉపాధ్యక్షుడు మెట్టపల్లి మాణిక్యాలరావు సమక్షంలో ఈ వేడుకలు జరిగాయి. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు, మండల ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అలాగే పట్టణ కూటమి నాయకులు కూడా హాజరై నివాళులర్పించారు. జనసేన పార్టీ నుంచి అంజిబాబు, తెలుగుదేశం పార్టీ నుంచి పి. శేషుబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలు, పరిపాలనా దక్షత యువతకు ఆదర్శమని పేర్కొన్నారు. సామాజిక న్యాయం, స్వాభిమానం, ధర్మ పరిరక్షణ కోసం శివాజీ చేసిన కృషి స్ఫూర్తిదాయకమని తెలిపారు. భారత చరిత్రలో శివాజీ మహారాజ్ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో పాల్గొన్న అన్ని నాయకులకు మండల ప్రధాన కార్యదర్శి పడమటి పల్లం రాజు ధన్యవాదాలు తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



ద్వారకతిరుమల, ఫిబ్రవరి 19, ( ప్రభాతవార్త): ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన తొరపాటి వేణుకు ముఖ్యమంత్రి సహాయనిధి (జవీ=ఖీ) ద్వారా రూ. 90,767 ఆర్థిక సహాయం అందజేశారు. గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ప్రత్యేక కృషితో ఈ నిధులు మంజూరయ్యాయి. అనారోగ్యంతో చికిత్స పొందిన వేణుకు ఈ చెక్కును పంపిణీ చేశారు. చెక్కును రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, ద్వారకాతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి పేదల జీవితాల్లో వెలుగులు నింపే పథకమని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఘంట శ్రీనివాసరావు, మండల ఐటీడీపీ అధ్యక్షుడు ఏపూరి కిషోర్, రాజుపాలెం గ్రామ పార్టీ అధ్యక్షుడు దేవరపల్లి హేమంత్, క్లస్టర్ ఇంచార్జ్ పాకాలపాటి మధు, సీనియర్ నాయకులు గరిమెళ్ల రాంబాబు, విరవల్లి ఈశ్వరరావు, బయ్యావరపు శివ, మల్లాది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సర్వీస్ వైర్లు చోరీ

## - ఒకేసారి 22 మంది రైతుల వైరు చోరీ



చాట్రాయి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త : మోటార్ సర్వీస్ వైర్లు ఒకేసారి 20 మంది రైతులకు సంబంధించిన మోటార్ సర్వీస్ వైర్లు చోరీకి గురయ్యాయి. మండల కేంద్రమైన చాటాయి గ్రామానికి చెందిన గడ్డం నాగ వెంకట సత్యనారాయణ రెడ్డి, వేమిరెడ్డి నరసింహారెడ్డి, సవరం శ్రీను, పాములపాటి శ్రీనివాసరెడ్డిలతో పాటు మరో 22 మంది రైతుల వ్యవసాయ మోటార్ల సర్వీస్ వైర్లు చోరీకి గురయ్యాయి. గురువారం ఉదయం తోటలోకి వెళ్లి చూడగా మోటార్ వైర్లు పూర్తిగా కట్ చేసి తీసుకు వెళ్లినట్లు రైతులు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ ప్రాంతంలో గతంలో కూడా వైర్లు చోరి చేయటం పరిపాటిగా మారింది. కరెంటు పని తెలిసినవారు రాత్రి సమయాలలో ఈ విధంగా చోరీలకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైర్లు చోరీ దొంగలను పట్టుకొని కఠినంగా శిక్షిస్తే తప్ప చోరీలు తదువని పలు రైతుల అభిప్రాయపడుతున్నారు.

# హెడ్ పోస్ట్ ఆఫీస్ ఆధ్వర్యంలో లెటర్ రైటింగ్ పోటీలు



తణుకు,ఫిబ్రవరి 19(ప్రభాత వార్త) యూనివర్సల్ పోస్టల్ యూనియన్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ లెటర్ రైటింగ్ కాంపిటేషన్ ఫర్ యంగ్ పీపుల్ కార్యక్రమం కింద తణుకులో లెటర్ రైటింగ్ పోటీలను నిర్వహించినట్లు హెడ్ పోస్ట్ మాస్టర్ చిట్టా వెంకట సుబ్బారావు తెలిపారు. తణుకులోని ఆదిత్య, రూట్స్, అమృతవల్లి, బాలుర ఉన్నత పాఠశాలలకు చెందిన 117 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పర్యవేక్షకులుగా అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ ఏం సూర్య ప్రకాష్, ఎం శ్రీనివాసరావు, కే. వరప్రసాద్, జక్కం శెట్టి నరసింహారావు, నాగేంద్ర, సాయి కృష్ణ ఆయా పాఠశాలల ప్రతినిధులు పాల్గొన్నారు.


# అత్తిలిలో సిసి రోడ్డుకు శంకుస్థాపన



అత్తిలి, ఫిబ్రవరి 19 (ప్రభాత వార్త) అత్తిలి లో అత్తిలి అల్లంపురం రోడ్లు భవనాల శాఖ రహదారిపై 1 కోటి 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ రోడ్‌కు శంకుస్థాపన కార్యక్రమం మండల టిడిపి అధ్యక్షుడు పోలిశెట్టి చందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పనితీరుకు రోడ్డు నిర్మాణం నిదర్శనమన్నారు.. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకొని, వేగంగా స్పందిస్తూ, గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఎమ్మెల్యే పనిచేస్తున్నట్లు తెలిపారు . రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, సంక్షేమ పథకాల అమలులో ముందుండి మార్గనిర్దేశం చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏ ఎం సి ఛైర్మన్ దాసం ప్రసాద్, ఎంపీపీ మక్కా సూర్యనారాయణ , బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మామిడిశెట్టి నాగబాబు , దాసం బాబ్జి,ఆనాల ఆదినారాయణ రావు, డీసీ ఛైర్మన్ నల్లూరి సురేష్, కొరిపల్లి ప్రసాద్, ఆల్తి అజయ్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో మహిళల మాన, ప్రాణాలకు రక్షణ కరువైంది

## - జెడ్పీటీసీ గౌరీ సుభాషిణి



పెనుమంట్ర, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త) :కూటమి ప్రభుత్వంలో మహిళల మాన, ప్రాణాలకు పూర్తిగా రక్షణ కరువైందని స్థానిక జెడ్పీటీసీ కర్రి గౌరీ సుభాషిణి ఆరోపించారు. రాష్ట్రంలో పదుల సంఖ్యలో మహిళలపై వరుస దాడులు జరుగుతున్నా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులకు చీమ కుట్టినట్టు కూడా లేదన్నారు. ఇటీవల మదనపల్లెలో ఏడేళ్ల చిన్నారిపై లైంగిక దాడి చేసి దారుణంగా హత్య చేసిన ఘటన కలచివేసిందని చెప్పారు. వైఎస్సార్ కడపలో మూడేళ్ల చిన్నారి, పుంగనూరులో ఆరేళ్ల బాలిక, దొరవాని సత్రంలో ఎనిమిదేళ్ల చిన్నారి ఇలా ఎంతో మంది అభంశుభం తెలియని బాలికలు కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యానికి బలైపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గంజాయి, మద్యం అరికట్టకపోవడం వల్లే గంజాయి, మద్యం మత్తువల్లే ఈ దారుణాలు జరుగుతున్నాయని సుభాషిణి అన్నారు. వీటిని కట్టడి చేసి ఉంటే రాష్ట్రంలో ఇన్ని ఘోరాలు జరిగేవి కావన్నారు. గంజాయి, మద్యాన్ని సైతం కూటమి నేతలు ఒక ఆదాయ మార్గంగా మార్చుకోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తింది అని చెప్పారు.

# మోసంతో లక్షల రూపాయల హైజాక్ - వెలుగు చూసిన పోస్ట్ మాస్టర్ చేతివాటం

## 30 లక్షల వరకు పేదల సొమ్ము టోకరా - అధికంగా మోసపోయింది వృద్ధులే



నరసాపురం ప్రభాతవార్త: నరసాపురం మండలంలో ఇటీవల వెలుగు చూసిన కొన్ని సంఘటనల్లో దాదాపు 50 లక్షలు వరకు హైజాక్ అయ్యాయి. నమ్మబలికి మోసం చేసిన వ్యక్తుల ద్వారా సామాన్యులు పేదలు తీవ్రంగా నష్టపోయారు. ఆయిల్ కంపెనీలో ఉద్యోగం పేరుతో కొందరు పోస్ట్ ఆఫీస్ లో నగదు దాచుకున్నామనేటువంటి నమ్మకంతో ఉన్న కొందరు దగా పడ్డామని తెలిసి బావురు మంటున్నారు. నర్సాపురం తదితర తీర మండలాల్లో పోస్ట్ ఆఫీస్ లో పనిచేసే గ్రామీణ పోస్టుమాస్టర్ లు కొందరు చాలా తెలివిగా డిపాజిట్లు సొమ్మును కొట్టేస్తున్నారు. ముఖ్యంగా సొసైటీలోనూ పోస్ట్ ఆఫీస్ లోను ఈ తరహా దోపిడీలు బయటపడుతున్నాయి. చదువు రాక కొందరు నమ్మకంతో మరికొందరు నష్టపోతున్నారు. పసలదీవి గ్రామంలో అదే జరిగింది. మనవడి చదువుకో మనవరాలు పెళ్ళికో వయసు మీద పడి మంచాన పడితే వైద్య ఖర్చులకు ఉంటాయనో పంట సొమ్ము పాడి సొమ్ము లేదా నెలనెలా వచ్చే పెన్షన్లు నుంచి కొంత సొమ్మును పోస్ట్ ఆఫీస్ లో దాచుకోవటం గ్రామణులకు చాలా అలవాటు. వారి మంచి అలవాటును కేటుగాళ్లు కొందరు తమ స్వార్థానికి వాడుకుంటున్నారు. అలాంటి ఘరానా దొంగ పసలదీవి పోస్ట్ మాస్టర్ రాయప్రోలు ప్రసాద్. లక్ష రెండు లక్షల కాదు ఏకంగా 20 నుండి 30 లక్షలు పైనే తన సొంత ఖర్చులకు జల్సాలకు వాడుకున్నాడని గ్రామీణ ప్రజలను ముంచేసాడని మీడియా ముందు ప్రజలు వాపోతున్నారు. గట్టిగా వాదించడానికి తమ వద్ద పాసుబుక్కు లేదు. చూపించడానికి రసీదు లేదు. ఉన్నదల్లా చెమటోడ్చి సంపాదించిన సొమ్ము యొక్క వేదన ఆవేదన మాత్రమే. గుండెలవిసేలా చాలామంది వృద్ధులు ఏడుస్తున్నారు. 30 నుండి 40 వేలు దాచుకుంటే వడ్డీ లేకపోగా ఆన్లైన్లో 10000 ఉన్నాయి అని చెప్పడం గుండె ఆగినంత పని అవుతుందని వాపోతున్నారు. పదేళ్లుగా నెల నెల దాచుకున్న సొమ్ము దొంగలు తన్నుకుపోయినట్లు అయిందని కొందరు వేదన వ్యక్తం చేస్తున్నారు. వారికి న్యాయంగా రావాల్సిన సొమ్ము ఇవ్వకపోతే బెంగతో మంచాన పడి ప్రాణాలు పోయినా ఆశ్చర్యపోనవసరం లేదు. దాచిన సొమ్ము కేటుగాడి జేబులోకి పోయింది. న్యాయంగా వారి చేతికి ఇవ్వాల్సిన డిపాజిట్ పుస్తకం ఎక్కడ పెట్టాడో తెలియదు. నోటి మాట తప్ప గట్టిగా చెప్పడానికి కూడా వారి వద్ద సరైన ఆధారం లేదు. మా కష్టమే మా నిజాయితీ అని బోరుమంటున్నారు. తపాల శాఖ అధికారులు భీమవరం ఏలూరు నుండి వచ్చి తనిఖీ చేస్తున్నారు. గతంలో సరిపల్లి సేరేపాలెం తదితర గ్రామాల్లో కూడా ఈ దొర దొంగలు గ్రామీణ ప్రజలను ఇలాగే మోసం చేశారు. చివరికి వారి చేతిలో తృణము ప్రాణము పెట్టి పోస్ట్ ఆఫీస్ వారు చేతులు దులుపుకున్నారు. మీ చిన్నారి భవిత కోసం... వృద్ధాప్యంలో మీ ఆసరా కోసం పోస్ట్ ఆఫీస్ లో పొదుపు చేయండి. చిరునవ్వుతో చివరి జీవితాన్ని గడపండి. అనే కొటేషన్లు ఇప్పుడు పసలదీవి గ్రామంలో బూటకంలా అనిపిస్తుంది. పోస్టాఫీసు భారతీయ పరువు ప్రతిష్ట కోసం సామాన్య ప్రజలకు అండగా నిలవక తప్పదు. వారి చెమట తాలూకు సొమ్ము అణా పైసలతో సహా ఇచ్చేంతవరకు ప్రజా పోరాటం కూడా ఆగదు.

# మొదలైన మామిడి మార్కెట్

## -తోతాపూరి టన్ను 92 వేలు

చాట్రాయి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త : చాక్రాయి మండలంలో మామిడి మార్కెట్ గురువారం ప్రారంభమైంది. తోతాపూరి ముందుగా



కాపుకు రావడంతో రైతులకు టన్ను 92వేలు వరకు పలుకుతోంది. చాట్రాయి మండలం నరసింహారావు పాలెం గ్రామానికి చెందిన మామిడి వ్యాపారి తల్లాడ శ్రీనివాసరావు మొట్టమొదటిగా మూడు టన్నుల మామిడి కాయలను ముంబాయికి పంపారు. ముదురు కాపు వచ్చిన రైతులకు సిరులు కురిసే విధంగా ధర ఉంది అని అన్నారు.ప్రస్తుతం మామిడి మార్కెట్ కు రైతులు కాయలు తెస్తే మంచి ధర ఉందని రైతులకు లాభాలు వస్తాయని తల్లాడ అన్నారు.

# రెవెన్యూ అధికారుల నాలుగవ రోజు నిరసన

అత్తిలి, ఫిబ్రవరి 19( ప్రభాత వార్త) గ్రామ రెవెన్యూ సహాయకులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వేయర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16 నుండి చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని గురువారం కూడా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం యూ సిబ్బంది సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు తదుపరి కార్యాచరణను త్వరలో నిర్ణయిస్తామని సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి ఎన్ వి రత్నారావు తెలిపారు. ఏసన్న కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి ఈ ముత్యాలరావు వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ సమావేశాలు వీక్షించడం వల్ల పలు ప్రయోజనాలు.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త ఆగిరిపల్లి , నూజివీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు అసెంబ్లీ సమావేశాలను వీక్షింప చేయాలనే సదుద్దేశంతో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఆగిరిపల్లి మండల విద్యాశాఖ అధికారి కొవ్వలి ఆనంద్ కుమార్, ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మక్కే వేణుగోపాలరావు, నూజివీడు జిల్లా పరిషత్ బాయ్స్ ఉపాధ్యాయులు రామకృష్ణ , జిల్లా పరిషత్ గర్ల్స్ నూజివీడు ఉపాధ్యాయులు పద్మజ రాణి పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో మంత్రి పార్థసారధి పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అసెంబ్లీ సమావేశాలను వీక్షించడం వలన కలిగిన ప్రయోజనాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహకబహుమతి అంద చేస్తానని తెలియజేశారు. మండల పరిధిలోని అడవినెక్కలంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు కాంపౌండ్ వాల్, ఎం సురవరంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆడ స్థలంచదును చేయుటకు నిధులు, శోభనాపురం పాఠశాలకు వ్యాయామ ఉపాధ్యాయునినియమించుటకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

# విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్.



భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతావార్త :రాష్ట్ర ప్రభుత్వం ఎంత ఖర్చైనా వెనుకాడకుండా మంచి పౌష్టిక విలువలు కలిగిన చక్కటి మెనూ తయారు చేయించి "డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం" పేరున ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్నదని, ప్రతి ఒక్క విద్యార్థి మధ్యాహ్నం భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాలకోడేరు మండలం విస్సాకోడేరు జిల్లా పరిషత్ పాఠశాలను బుధవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన పదార్థాలను తనిఖీ చేసి, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పౌష్టిక ఆహారంపై ప్రతి ఒక్క తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని, అప్పుడే వారి పిల్లలు మధ్యాహ్నం భోజనం పాఠశాలల్లోనే ఎందుకు చేయాలో ఆలోచన ఉంటుందన్నారు. సమతుల ఆహారం ద్వారా విద్యార్థులలో మానసిక, శారీరక ఎదుగుదలతో పాటు, చదువులో రాణించగలరన్నారు. మన ఇంట్లో సాధారణంగా అన్నం, ఒక కూరతోనే భోజనాన్ని ముగిస్తామని, అలా కాకుండా మధ్యాహ్న భోజనంలో మంచి పోషక విలువ లభించే ప్రతి రోజు గుడ్డు (శనివారం మినహా), వారానికి రెండు రోజులు ఆకుకూరలతో కలిపి పప్పు, కాయగూరలు, సాంబారు లేదా రసం, వారానికి ఒకరోజు స్వీట్, ఒకరోజు వెజ్ బిర్యానీ, తదితర పదార్థాలను విద్యార్థులకు అందించడం జరుగుతుందన్నారు. ఇంత చక్కటి ఆహారాన్ని ప్రతి ఒక్క విద్యార్థి తప్పకుండా భుజించాలన్నారు. ఈరోజు జిల్లాలోని పాఠశాలల్లో ఒక్కొక్క అధికారి ఒక్కొక్క పాఠశాలలో ఒకేసారి మధ్యాహ్నం భోజనం తనిఖీ చేసేందుకు ఆదేశించడం జరిగిందని, అన్ని పాఠశాలలో పెద్ద ఎత్తున మధ్యాహ్న భోజనం పథకాన్ని అధికారులు పరిశీలించడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజన పథకం తనిఖీలోన్ జిల్లా అధికారులు, ప్రత్యేక అధికారులు, మండల అధికారులు, అన్ని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ల అధికారులు పాల్గొనడం జరిగిందన్నారు. నాణ్యత, పరిశుభ్రత, పరిమాణం తదితర అంశాలను పరిశీలించి నివేదిక అందజేస్తారని తెలిపారు.జిల్లా కలెక్టర్ నేలపై కూర్చుని విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేస్తూ వారితో కొద్ది సమయం ముచ్చటించారు. రోజు పాఠశాలలోనే ఎందుకు మధ్యాహ్న భోజనం చేయాలో వివరించారు. ఇంత చక్కటి పోషక విలువలు కలిగిన భోజనం శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎలా దోహదపడుతుందో విపులంగా వివరించారు. మీరు ఆరోగ్యంగా ఉంటేనే చక్కటి దేహదారుద్ర్యంతో చదువుల్లో, ఆటల్లో రాణించగలుగుతారని, తద్వారా మీ లక్ష్యాలను చేరుకోగలుగుతారని హితవు పలికారు. ముఖ్యంగా ఆడపిల్లలు పాఠశాల నందే మధ్యాహ్నం భోజనం భుజించాలని ప్రమాణం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఇ.నారాయణ, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మరియు పంచాయతీరాజ్ ఏ.ఇ వివిఎస్ విజయ్ కుమార్ రాజు, పాఠశాల హెచ్ఎం పఠాన్ భాషా ఖాన్, ఈఓపిఆర్డి మల్లాది రాంప్రసాద్, జెపిస్పి నాయకుడు గాదం నానాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ భక్తులకు పుత్ర గణపతి వ్రత పుస్తకాలు పంపిణీ



భీమవరం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : భీమవరం మెంటేవారి తోటలోని శ్రీబాలత్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానంలో ఈనెల 21న పుత్ర గణపతి వ్రతం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో గురువారం భీమవరం శ్రీదాసాంజనేయ స్వామి దేవస్థాన ట్రస్ట్ సభ్యులు వేలూరు బుజ్జి సహకారంతో మహిళా భక్తులకు వ్రత పుస్తకాలను అందించారు. శనివారం జరిగే పుత్ర గణపతి వ్రతం పూజ మహోత్సవంలో భక్తులందరూ పాల్గొనాలని కోరారు.

# కెజిఆర్ఎల్ ఫార్మసీ కళాశాలలో రెండవ అంతర్జాతీయ సదస్సు



భీమవరం టౌన్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :భీమవరం ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో, పట్టణంలోని కె.జి.ఆర్.ఎల్ ఫార్మసీ కళాశాలలో ఫార్మాస్యూటికల్ అనాలిసిస్ లో ఏఐ ఆధారిత పరిశోధన మరియు ఆవిష్కరణలు– ప్రపంచ దృక్పథాలు మరియు భవిష్యత్తు ధోరణలు అనే అంశంపై రెండవ అంతర్జాతీయ సదస్సు -- 2026 ఫిబ్రవరి 28న ఉదయం 9:00 గంటలకు నిర్వహించనున్నట్లు కళాశాల యాజమాన్యం ప్రకటించింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా డా. ఎన్.వెంకటేశ్వరరావు, చైర్మన్ ఉ మేనేజింగ్ డైరెక్టర్, మెట్రోకెం ఎపిఐ ప్రైవేట్ లిమిటెడ్, ప్రత్యేక ముఖ్య అతిథిగా డా. టి.వి. నారాయణ, ప్రెసిడెంట్,(ఎపిపిపిసిఎంఎ) హాజరుకానున్నారు. అదనంగా, అంతర్జాతీయ మరియు జాతీయ స్థాయి నిపుణులుగా డా. రంగరాజు. నంబూరి, ఫార్మాస్యూటికల్ కన్సల్టెంట్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, ప్రొఫెసర్ డా. షేక్ అబ్దుల్ రహ్మాన్, విజ్ఞాన యూనివర్సిటీ, గుంటూరు, ఆంధ్రప్రదేశ్, డా. ఎస్. ఘనానందం, నిపెర్ హైదరాబాద్ పాల్గొని తమ విశేష అనుభవాలు మరియు అభిప్రాయాలను పంచుకోనున్నారు. ఈ సదస్సులో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిశోధనలు, ఫార్మాస్యూటికల్ అనాలిసిస్‌లో నూతన ఆవిష్కరణలు, ప్రపంచ స్థాయి ధోరణులు మరియు భవిష్యత్ అవకాశాలపై ప్రముఖ నిపుణులు చర్చించనున్నారు. సదస్సు చైర్మన్ కళాశాల డైరెక్టర్ డా. కవల నాగేశ్వరరావు, సదస్సు సహ–చైర్మన్ ప్రిన్సిపాల్ డా. డి. రాఘవ, సదస్సు కన్వీనర్ జి.ఎడ్వర్డ్ రాజు పేర్కొంటూ, పై అతిథులు సదస్సు నాడు కళాశాలకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నట్లు తెలిపారు.


# రైతులందరూ తప్పనిసరిగా రైతు

## విశిష్ట సంఖ్యపొందాలి.

ఆగిరిపల్లి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త : మండలంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం ఫార్మర్ రిజిస్ట్రీ పేరిట నిర్దిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తున్నారు 11 అంకెలు ఉండే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ప్రభుత్వ పథకాల లబ్ధి పొందేందుకు చాలా అవసరం అని మండల వ్యవసాయ అధికారిని జై భవాని అన్నారు. రైతులు తమ వివరాలను రైతు సేవా కేంద్రంలో నమోదు చేయించుకుని విశిష్ట గుర్తింపు సంఖ్యను పొందాలని తెలియజేశారు ఈ విశిష్ట సంఖ్య ద్వారా అర్హులైన రైతుల గుర్తింపు జరుగుతుందని , రైతులకు పిఎం కిసాన్ యోజన, అన్నదాత సుఖీభవ, పంటల భీమా, వ్యవసాయ పరికరాలపై రాయితీలు, పంట నష్టపరిహారం వంటి పథకాలు అందాలంటే ఈ విశిష్ట సంఖ్య అవసరమని తెలియజేశారు అలాగే తెగుళ్ళ సాగునీటి సమస్యల పైన అధికారులు నుంచి సలహాలు పొందవచ్చు అని సూచించారు. గురువారంమల్లిబోయినపల్లి గ్రామములో రైతు విశిష్ట సంఖ్య నమోదు ప్రక్రియను మండల వ్యవసాయాధికారి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట గ్రామ ఉద్యాన సహాయకులు పాల్గొన్నారు.

# పదిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

## ఏపీసి పంకజ్ కుమార్.



లింగపాలెం మండలం ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :పది పరీక్షలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా సమగ్ర శిక్ష సమన్వయ అధికారి డాక్టర్ కే పంకజ్ కుమార్ సూచించారు. మండలంలోని ధర్మాజీగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్ ను గురువారం సందర్శించి పది విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ప్రతి విద్యార్థి చదువును ఇష్టంగా చదవాలని వంద రోజుల యాక్షన్ ప్లాన్ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అప్పుడే పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరని చెప్పారు. ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని అర్థం చేసుకొని పరీక్షలకు సిద్ధపడాలని తెలిపారు. మీపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశయాలను నెరవేర్చి ప్రతి ఒక్కరూ పది ఫలితాల్లో మంచి మార్కులు సాధించాలని అన్నారు. విద్యార్థులు ఆందోళనకు గురికాకుండా ఉంటే పరీక్షలు బాగా రాయగలుగుతారని విద్యార్థుల నిరంతర సాధనే విజయానికి మార్గమని పేర్కొన్నారు.

**జి ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యాన్ని నీరు కార్చవద్దు**

బీసీ కాలనీ, కాటంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించి జి ఎఫ్ ఎల్ ఎన్ జరిగే విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఏపీసి మాట్లాడుతూ ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులలో పఠనాశక్తి వివిధ అభ్యసన విధానాల ద్వారా బోధించినచో విద్యార్థులు త్వరితగతిన విద్యా విషయంపై శ్రద్ధ కనబరుస్తారని విద్యార్థులను ప్రేమగా లాలించి సహనం వహించి ఉపాధ్యాయులు పాఠ్యాంశ బోధన చేయాలని మాతృభాషపై పట్టు సాధించలేనిదే మనుగడ ఉండదని కావున తెలుగు లెక్కలు ఇంగ్లీషు సబ్జెక్టులపై సరైన పునాదిని ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులకు అందించవలసిన గురుతర బాధ్యత గురువులపై ఉందని జి ఎఫ్ ఎల్ ఏన్ ఎంతో ఉన్నత ఆశయంతో ప్రవేశపెట్టిన నూతన విద్యా విధానం అని దీనిని విజయవంతం చేయటానికి ఉపాధ్యాయులు చిత్తశుద్ధితో కృషి చేయాలని తెలిపారు. స్ట్రీమ్, మౌంటెన్ విద్యార్థుల యొక్క విద్యా ప్రమాణాలు ఈ సందర్భంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్లస్ ప్రధానోపాధ్యాయులు బి వి ఎస్ ఎన్ రాజు, సిఆర్ఎంటి జీ కుమార్ మంగళం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ గొప్ప పరిపాలనాదక్షుడు వేదుల



జీలుగుమిల్లి, ఫిబ్రవరి 19, (ప్రభాతవార్త) :హిందూ సామ్రాజ్యాధిపతి చత్రపతి శివాజీ మహారాజ్ కేవలం ఒక యోధుడు మాత్రమే కాదని, గొప్ప పరిపాలన దక్షుడు అని మండలంలోని వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల ఉపాధ్యాయులు వేదుల జనార్ధనరావు పిలుపునిచ్చారు. గురువారం విజ్ఞాన కేంద్రంలో మరాఠా వీరుడు చత్రపతి శివాజీ 396వ జయంతి ఉరింకల శివశంకర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపరుడు, పరమత సహనానికి, దేశభక్తికి ప్రతీకగా నిలిచిన శివాజీని నేటి పాలకులు, నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.